RNI TITLE CODE: 16425 www.andhrapragathi.com

ప్రతి అక్షరం ప్రజాహితం

నేటి ఆంధ్రప్రగతి

తెలుగు దినపత్రిక


విలేకరులు కావలెను

ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం నుండి
నూతనంగా ప్రారంభించబడి అత్యంత ప్రజాదరణ
పొందుతున్న తెలుగు దినపత్రిక ఆంధ్రప్రగతిలో పనిచేసేందుకు
ఉత్సాహవంతులైన పాత్రికేయులను ఆహ్వానిస్తున్నాము.
జిల్లాల వారీగా స్టాఫ్ రిపోర్టర్లు, నియోజకవర్గ ఇన్‌చార్జులు,
మండల రిపోర్టర్లు కావలెను. (కొత్తవారికి అవకాశం కల్పించబడును)

సెల్: 8121133006
9494220260

ప్రతి అక్షరం ప్రజాహితం ఆంధ్రప్రగతి తెలుగు దినపత్రిక

సంపుటి - 01 సంచిక - 338 పేజీలు - 04 వెల - 05/- బుధవారం 21 ఆగష్టు 2024




# వైద్యుల రక్షణ కోసం నేషనల్ టాస్క్ ఫోర్స్

**ఆర్జీ కర్ వైద్యురాలి హత్యాచారం కేసు విచారణలో భాగంగా ఏర్పాటు**

**మూడు వారాల్లో మధ్యంతర నివేదిక ఇవ్వాలని ఆదేశించిన సుప్రీం బెంచ్**


**శాంతియుతంగా నిరసన చేస్తున్న వారిని ఇబ్బంది పెట్టొద్దంటూ బెంగాల్ ప్రభుత్వానికి సూచన**

ఆంధ్ర ప్రగతి న్యూఢిల్లీ ఆగస్టు 20:
దేశవ్యాప్తంగా ఆసుపత్రులలో వైద్యుల రక్షణ ఏర్పాట్లను పరిశీలించేందుకు టాస్క్ ఫోర్స్ ఏర్పాటు చేస్తున్నట్లు సుప్రీంకోర్టు ప్రకటించింది. ఇప్పటి వరకున్న చట్టాలు వైద్యుల రక్షణకు సరిపోవని వ్యాఖ్యానించింది. ఈమేరకు మంగళవారం ఆర్జీ కర్ ఆసుపత్రి ట్రెయినీ డాక్టర్ హత్యాచారం కేసు విచారణ సందర్భంగా సీజేఐ జస్టిస్ డీవై చంద్రచూడ్ నేతృత్వంలోని త్రిసభ్య ధర్మాసనం కీలక వ్యాఖ్యలు చేసింది. మరో దారుణం జరిగేంత వరకూ దేశం వేచి ఉండలేదని, డాక్టర్ల రక్షణకు సంబంధించి మరిన్ని ఏర్పాట్లు అవసరమని పేర్కొంది. అదేవిధంగా ఆర్జీ కర్ వైద్యురాలి హత్యాచారం ఘటనను పొలిటికల్ ఇష్యూగా చేయదల్చుకోలేదని సీజేఐ పేర్కొన్నారు. హత్యాచారం ఘటనకు నిరసనగా శాంతియుతంగా ఆందోళన చేస్తున్న వారిపై పోలీసు బలగాలతో అణచివేసే ప్రయత్నం చేయొద్దంటూ పశ్చిమ బెంగాల్ సర్కారుకు సూచించింది. సీజేఐ నేతృత్వంలోని ఈ ధర్మాసనంలో జస్టిస్ జేబీ పార్థీవాలా, జస్టిస్ మనోజ్ మిశ్రా సభ్యులుగా ఉన్నారు.

మిగతా 2లో

# రాష్ట్రంలోని గ్రామాలు మళ్లీ అభివృద్ధి వైపు పరుగులు..!





**జనవరి నుంచి జన్మభూమి 2.0 కార్యక్రమం**
**గ్రామాల బలోపేతం లక్ష్యంగా నిధులు**
**పంచాయితీరాజ్ సమీక్షలో చంద్రబాబు వెల్లడి**

ఆంధ్ర ప్రగతి అమరావతి ఆగస్టు 20:
చంద్రబాబుబాబు నేతృత్వంలోని ఏపీ ప్రభుత్వం కీలక నిర్ణయం తీసుకుంది. స్థానిక సంస్థల బలోపేతం దిశగా మరో ముఖ్యమైన నిర్ణయం తీసుకుంది. స్థానిక సంస్థల కోసం భారీగా నిధులు విడుదల చేస్తూ శుభవార్త చెప్పింది.సీఎం చంద్రబాబు ఆదేశాలతో స్థానిక సంస్థలకు రూ.1452 కోట్లు విడుదల చేశారు. ప్రభుత్వం 15వ ఆర్థిక సంఘం నిధులను విడుదల చేసింది.. గ్రామ పరిధిలోని స్థానిక సంస్థలకు రూ.998 కోట్లు.. అర్బన్ పరిధిలో రూ.454 కోట్లు విడుదల చేస్తూ నిర్ణయం తీసుకుంది. సీఎం సూచనల మేరకు నిధులు విడుదల చేసినట్లు ఆర్థిక మంత్రి పయ్యావుల కేశవ్ చెప్పారు. గత ప్రభుత్వం స్థానిక సంస్థలను నిర్వీర్యం చేస్తే.. తాము మాత్రం స్థానిక సంస్థలను బలోపేతం చేస్తున్నట్లు మంత్రి పయ్యావుల చెప్పారు.నిధులు విడుదలైన నేపథ్యంలో పనుల్లో వేగం పెంచాలని సీఎం చంద్రబాబు నాయుడు సూచించినట్లు మంత్రి పయ్యావుల కేశవ్ తెలిపారు. ఈ నిధుల ద్వారా స్థానిక సంస్థలకు ఆర్థికంగా వెసలుబాటు కలుగుతుందన్నారు పయ్యావుల కేశవ్. గ్రామాల అభివృద్ధితోనే ప్రగతి సాధ్యమన్న బాపూజీ ఆశయాలకు అనుగుణంగా పాలన సాగిస్తామని మంత్రి పయ్యావుల చెప్పారు.

పంచాయతీరాజ్‌శాఖపై సీఎం చంద్రబాబు సమీక్ష చేశారు. ఈసమావేశానికి డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్, అధికారులు హాజరయ్యారు. స్థానిక సంస్థల ప్రతినిధులకు గౌరవవేతనం పెంపుపై ఈ భేటీలో చర్చించారు. గ్రామాల్లో పారిశుద్ధ్యం నిర్వహణకు మొబైల్ యాప్ తీసుకువస్తున్నట్లు చెప్పారు. అలాగే స్థానిక సంస్థల్లో ఇద్దరు కంటే ఎక్కువ పిల్లలుఉంటే.. పోటీకి అనర్హత నిబంధనను తొలగిస్తూ సీఎం చంద్రబాబు నిర్ణయం తీసుకున్నారు. ఈ నెల 23న పంచాయతీల్లో గ్రామ సభలు నిర్వహిస్తున్నట్లు డిప్యూటీ సీఎం పవన్ తెలిపారు.

**జగన్ షర్మిల మధ్య సయోధ్య..**

# రంగంలోకి కాంగ్రెస్ పెద్ద.!

ఆంధ్రప్రదేశ్ అమరావతి ఆగస్టు 20:
ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో వైసిపి అధినేత జగన్ మోహన్ రెడ్డి, కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర అధ్యక్షురాలు వైయస్ షర్మిల మధ్య దూరం పెరుగుతున్న విషయం తెలిసిందే. నిన్న రాఖీ పండుగ సందర్భంగా కూడా రాజకీయాలను పక్కనపెట్టి అన్నా చెల్లెళ్ళు కలవలేదు. షర్మిల జగన్ కు రాఖీ కట్టలేదు. రాజకీయ విభేదాలతో వైఎస్ రాజశేఖర్ రెడ్డి కుటుంబం రెండుగా చీలింది.
జగన్ తో రోజా రాఖీ వేడుకలు.. పవన్ కళ్యాణ్ పాట హైలెట్!!
జగన్, షర్మిల ప్రచ్ఛన్న యుద్ధంపై చర్చ
గతంలో ఒక తాటి మీద నడిచిన అన్నా చెల్లెలు ఇప్పుడు రాజకీయంగా బద్ధ శత్రువులుగా మారారు.




గత అసెంబ్లీ ఎన్నికల సమయంలో కూడా షర్మిల ప్రధానంగా వైఎస్ జగన్ పాలనను టార్గెట్ చేసి జగన్ ను ఓడించాలని రాష్ట్రవ్యాప్తంగా ప్రచారం చేసింది. ప్రస్తుతం పచ్చగడ్డి వేస్తే భగ్గుమంటున్న అన్నాచెల్లెళ్ల మధ్య దూరం ఇలాగే పెరుగుతుందా? లేదా వాళ్ళు భవిష్యత్తులో కలిసే అవకాశముందా అన్నది ప్రస్తుతం ఏపీలో ఆసక్తికరమైన చర్చ జరుగుతుంది.
జగన్, షర్మిల ఇద్దరూ ఇద్దరే
అయితే ప్రస్తుత పరిస్థితులను బట్టి చూస్తే వైయస్ జగన్ వైఎస్, షర్మిల ఇద్దరి మధ్య సయోధ్య కుదిరే అవకాశం లేనట్లుగా కనిపిస్తుంది. కానీ వీరిద్దరి మధ్య సయోధ్య కుదర్చటానికి ప్రయత్నాలు జరుగుతున్నట్టుగా ప్రస్తుతం ప్రచారం సాగుతుంది. వైయస్ జగన్, వైయస్ షర్మిల ఇద్దరు ఎవరికి వారు హేమా హేమీలే.. 2019లో వైసీపీని అధికారంలోకి తీసుకువచ్చేంత వరకు అన్నా చెల్లెలు అలుపెరగకుండా కష్టపడ్డారు.

మిగతా 2లో

**కాపు కార్పొరేషన్ కోసం**

# టిడిపి జనసేన పోటాపోటి..!

ఆంధ్ర ప్రగతి అమరావతి ఆగస్టు 20:
ఏపీలో మరోసారి నామినేటెడ్ పోస్టుల హంగామా మొదలైంది. ముఖ్యంగా నామినేటెడ్ పోస్టుల్లో కీలకమైన కాపు కార్పొరేషన్ పదవిని దక్కించుకునేందుకు నేతలు తీవ్రంగా పోటీపడుతున్నారు.




ఇందులో ప్రధానంగా మాజీ స్పీకర్ బాలయోగికి ప్రధాన అనుచరుడిగా ఉన్న ఆకుల రామకృష్ణ పేరు వినిపిస్తోంది.
ఎంపీ గంటి హరీష్ మాధుర్, రాష్ట్ర మంత్రి సుభాష్, రెడ్డి సుబ్రమణ్యం, యనమల రామకృష్ణుడు, నిమ్మకాయల చినరాజప్పలు ఆశీస్సులు కూడా ఉండటంతో తనకే దక్కుతుందనే ధీమాతో ఉన్నారు రామకృష్ణ.2014లో టీడీపీ ప్రభుత్వం అధికారంలో ఉన్నప్పుడు కాపు కార్పొరేషన్‌ను తీసుకువచ్చారు చంద్రబాబు. ఈ కార్పొరేషన్ ద్వారా కాపులకు ఆర్థిక సాయం, రుణాలు, నైపుణ్య శిక్షణ అందించడం ప్రధాన ఉద్దేశం. ఆ తర్వాత వచ్చిన వైసీపీ ప్రభుత్వం కూడా కాపులకు మంచి ప్రాధాన్యత ఇచ్చింది.ఇక తాజాగా టీడీపీ కూటమి అధికారంలోకి రాగా ఈ కార్పొరేషన్ ఛైర్మన్ పదవికి గట్టి డిమాండ్ ఉంది. అందుకే నేతలు తమ ప్రయత్నాలను ముమ్మరం చేస్తున్నారు. ఇప్పటికే సీఎం చంద్రబాబు, చినబాబు నారా లోకేష్ కలిసి తమ మనసులోని కోరికను బయటపెట్టారట. ఇక జనసేన నేతలు సైతం కాపు కార్పొరేషన్ ఛైర్మన్ పదవిని దక్కించుకునేందుకు పోటీ పడుతున్నారు. పవన్‌తో ఈ విషయంపై నేతలు చర్చించారు కూడా. దీంతో కాపు కార్పొరేషన్ ఛైర్మన్ గిరి ఎవరిని వరిస్తుందోనని అంతా ఆసక్తిగా ఎదురుచూస్తున్నారు.

# హెచ్‌సిఎల్ భారీ విస్తరణ

2లో

**మరో 15 వేల ఉద్యోగాలకు అవకాశం**

**: మంత్రి లోకేశ్‌తో ప్రతినిధుల భేటీ**



**జగన్ అక్రమాస్తుల కేసు విచారణ సెప్టెంబర్ 17కు వాయిదా**



2లో

# పరమాత్మ కృపారసము త్యాగజీవులపైనే వర్షిస్తుంది

**-డాక్టర్ మల్లు వేంకటరెడ్డి, తితిదే.**



ఆంధ్ర ప్రగతి నంద్యాల ఆగస్టు 20: అనన్యభక్తితో భగవంతుడిని ఆరాధించే భక్తులకు భగవంతుడే అండయై నిలిచి, బ్రతుకులను పండిస్తాడని, పరమాత్మ కృపారసము త్యాగజీవుల పైనే వర్షిస్తుందని, నిర్మల భక్తి ప్రపత్తులు గలవారిని భగవంతుడు సదా రక్షిస్తూనే ఉంటాడని తిరుమల తిరుపతి దేవస్థానములు హిందూ ధర్మ ప్రచార పరిషత్ ఉమ్మడి కర్నూలు జిల్లా శాఖ కార్యనిర్వాహకులు డాక్టర్ మల్లు వేంకటరెడ్డి అన్నారు. తిరుమల తిరుపతి దేవస్థానములు హిందూ ధర్మ ప్రచార పరిషత్ ఆధ్వర్యంలో నంద్యాల పట్టణం, పొన్నాపురం ఎస్సీ కాలనీలోని శ్రీ లక్ష్మీ చెన్నకేశవ స్వామి దేవస్థానం నందు నాలుగు రోజుల ధార్మిక ఆధ్యాత్మిక సాంస్కృతిక కార్యక్రమాల ఏర్పాటు చేసిన సందర్భంగా వారు ప్రారంభోపన్యాసం చేశారు. ఈ కార్యక్రమంలో కాల్వ రమేష్, కంభగౌని తిరుమల గౌడ్, పసుపుల రామ నర్సింహులు, అర్చకులు మన్యం మహేష్, బరాబరి లింగేశ్వరరావు, వెంకటరావు, నాగిళ్ల హరిబాబు, పామయ్య, జంగా లక్ష్మీకాంత్, పి.వెంకట జానకయ్య భజన గురువు నాగెళ్ళ ఆదిశేషమ్మ, చిట్టి నరసింహులు, పి. సుభద్రమ్మ, గాయిత్రి, ఎన్. లక్ష్మీదేవితో పాటు భక్త సమాజం పాల్గొన్నారు.

# ఘనంగా మాజీ ప్రధాని రాజీవ్ గాంధీ జయంతి వేడుకలు.



ఆంధ్ర ప్రగతి నంద్యాల ఆగస్టు 20: భారతరత్న స్వర్గీయ రాజీవ్ గాంధీ 80 వ జన్మదిన వేడుకలను నంద్యాల కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో టౌన్ అధ్యక్షులు దాసరి చింతలయ్య ఆధ్వర్యంలో ఘనంగా జరుపుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. భారతదేశానికి ఐటీ ని పరిచయం చేసి ప్రపంచ వ్యాప్తంగా భారతదేశ యొక్క ఖ్యాతిని విస్తృంపజేసేలా ఆయన యొక్క సేవలో చిరస్మరణీయమైనవని భారతదేశానికి ప్రధానమంత్రిగా ఎన్నో సంస్కరణల తో పరిపాలించి దేశ విదేశాల్లో భారతదేశంలో ప్రజల యొక్క మండలము పొందిన గొప్ప వ్యక్తిని ఆయన ఆశయాలను మనం కలిసికట్టుగా ముందుకు తీసుకువెళ్లి భారతదేశాన్ని ప్రపంచవ్యాప్తంగా ముందు వరుసలో ఉంచడానికి రాబోయే కాలంలో కాంగ్రెస్ పార్టీ ని అధికారులు తీసుకువస్తే ఆయనకు నిజమైన వారసు లుగా ఉంటామని ఆయన పేర్కొన్నారు. ఈ సందర్భంగా ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ ట్రెజరర్, ప్రసాద్ మైనారిటీ నాయకులు రహిమాన్ సలాం హమ్మద్ నరసింహ లు హరి శోభన్ ,బాలకృష్ణ కాంగ్రెస్ నాయకులు పాలుగోన్నారు రాజీవ్ గాంధీ అమర్ హాయ్ అని నినాదాలు చేసినారు.

# వైద్యుల రక్షణ కోసం నేషనల్ టాస్క్ ఫోర్స్

*(మొదటి పేజీ తరువాయి)*

**టాస్క్ ఫోర్స్ లో ఎవరెవరు ఉన్నారంటే..**

ఆసుపత్రులలో వైద్యుల రక్షణ ఏర్పాట్ల పరిశీలనకు ఏర్పాటు చేసిన టాస్క్ ఫోర్స్ కు సర్జన్ వైస్ అడ్మిరల్ ఆర్ సరైన్ నేతృత్వం వహిస్తారని సుప్రీంకోర్టు పేర్కొంది. డాక్టర్ డి నాగేశ్వర్ రెడ్డి, డాక్టర్ ఎం. శ్రీనివాస్, డాక్టర్ ప్రతిమా మూర్తి, డాక్టర్ గోవర్ధన్ దత్ పూరి, డాక్టర్ సౌమిత్ర రావత్, ఢిల్లీ ఎయిమ్స్ ప్రొఫెసర్ అనితా సక్సేనా, ముంబయి మెడికల్ కాలేజీ డీన్ ప్రొఫెసర్ పల్లవి సప్రే, ఎయిమ్స్ న్యూరాలజీ డాక్టర్ పద్మ శ్రీవాస్తవ ఈ టాస్క్ ఫోర్స్ లో సభ్యులుగా ఉంటారని అత్యున్నత న్యాయస్థానం ప్రకటించింది. ఈ టాస్క్ ఫోర్స్ కు ఎక్స్ అఫీషియో మెంబర్లుగా కేంద్ర కేబినెట్ సెక్రెటరీ, కేంద్ర హోంశాఖ కార్యదర్శి, కేంద్ర ఆరోగ్య శాఖ కార్యదర్శి, నేషనల్ మెడికల్ కమిషన్ చైర్ పర్సన్, నేషనల్ బోర్డ్ ఆఫ్ ఎగ్జామినర్స్ ప్రెసిడెంట్ ఉంటారని సుప్రీం కోర్టు వెల్లడించింది. మూడు నెలల్లో మధ్యంతర నివేదిక అందజేయాలని టాస్క్ ఫోర్స్ ను ఆదేశించింది.?

# జగన్ షర్మిల మధ్య సయోధ్య.. రంగంలోకి కాంగ్రెస్ పెద్ద.!

*(మొదటి పేజీ తరువాయి)*

ఇక వైసిపి అధికారంలోకి వచ్చిన తర్వాత అన్నాచెల్లెళ్ల మధ్య విభేదాలు మొదలై షర్మిల తెలంగాణలో వైయస్సార్ తెలంగాణ పార్టీని పెట్టి కొంతకాలం కేసీఆర్ ప్రభుత్వానికి చుక్కలు చూపించారు. ఆ తర్వాత అనూహ్య పరిణామాలతో ఏపీ రాజకీయాలలో కాలు పెట్టిన షర్మిల కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర అధ్యక్షురాలిగా కీలక బాధ్యతలతో అన్నపై పోరాటం మొదలుపెట్టారు. అప్పటినుంచి ఇప్పటివరకు షర్మిల జగన్ ను టార్గెట్ చేస్తూనే ఉన్నారు.

జగన్, షర్మిల మధ్య సయోధ్యకు కాంగ్రెస్ పెద్ద యత్నం

ఒక రకంగా చెప్పాలంటే గత ఎన్నికల్లో జగన్ ఓటమికి షర్మిల కూడా ఓ కారణమయ్యారు.ఇక అటువంటి షర్మిల జగన్ ల మధ్య సయోధ్య కుదిర్చడానికి కాంగ్రెస్ పార్టీలోని ఓ పెద్దాయన ప్రయత్నం చేస్తున్నట్టు తెలుస్తుంది .షర్మిల వల్ల జగన్ కు, జగన్ కారణంగా షర్మిలకు నష్టం జరగకుండా ఇద్దరు రాజకీయాలలో కీలక భూమిక పోషించే విధంగా మధ్యే మార్గంగా వారిద్దరితో చర్చలు జరపాలని సయోధ్య కుదర్చాలని భావిస్తున్నారు.

## జగన్, షర్మిల కలుస్తారా?

కాంగ్రెస్ పార్టీలోని ఓ పెద్దాయన ఈ మేరకు రెడీ అయినట్టు జరుగుతున్న ప్రచారం ఇప్పుడు ఆసక్తిగా మారింది. అయితే షర్మిల జగన్ మధ్య ఏర్పడిన గ్యాప్ తగ్గుతుందా? వీరి మధ్య సయోధ్య కోసం యత్నించే ఆయన ఎవరు? అన్నా చెల్లెళ్ళు కలుస్తారా అన్నది మాత్రం అందరిలో ఉత్కంఠను రేకెత్తిస్తుంది..

# మలేరియాను కనుగొన్న శాస్త్రవేత్త సర్ రోనాల్డ్ రాస్ సేవలు చిరస్మరణీయం

**-దోమల ద్వారా సంక్రమించే వ్యాధుల పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలి.**

**-సామాజిక కార్యకర్త డోన్ పి. మహమ్మద్ రఫి.**



ఆంధ్ర ప్రగతి డోన్ ఆగస్టు 20: ఆగష్టు 20 న మలేరియా దోమల నుంచి వ్యాప్తి చెందుతుందని కనుక్కున్న సందర్భంగా డోన్ పట్టణంలో సామాజిక కార్యకర్త పి.మహమ్మద్ రఫి ఆధ్వర్యంలో మలేరియాను కనుగొన్న శాస్త్రవేత్త సర్ రోనాల్డ్ రాస్ ఆగస్టు 20 మలేరియాను గుర్తించిన రోజు సందర్భంగా వారి చిత్ర పటానికి పూలమాల వేసి ఘణంగా నివాళి అర్పించారు. వారిని స్మరించుకున్నారు. ఈ సందర్భంగా సామాజిక కార్యకర్త డోన్ పి. మహమ్మద్ రఫి మాట్లాడుతూ మన దేశ స్వాతంత్ర్య సమరయోధులను, శాస్త్రవేత్తలను ,మహనీయులను, సమాజానికి సేవలు అందించిన ప్రతి ఒక్కరిని స్మరించుకుంటూ వారి అడుగుజాడల్లో నడవాలని సామాజిక కార్యకర్త డోన్ పి.మహమ్మద్ రఫి కోరారు.సర్ రోనాల్డ్ రాస్ 13 మే, 1857 జన్మించారు. ఈయన వైద్యుడు, శాస్త్రవేత్త. ఇతనికి మలేరియా పారసైట్ జీవితచక్రానికి చెందిన పరిశోధనకు గాను 1902లో వైద్యశాస్త్రంలో నోబెల్ బహుమతి ప్రధానం చేయబడింది. 1897 లో ఒక దోమ యొక్క జీర్ణశయాంతర ప్రేగులలో మలేరియా పరాన్నజీవిని ఆయన కనుగొన్నప్పుడు మలేరియా దోమల ద్వారా వ్యాపిస్తుందని ఋజువు చేసింది. ఈ వ్యాధిని ఎదుర్కొనే పద్ధతికి పునాది వేసింది. అతను బహుముఖ ప్రజ్ఞాశాలి. భారతీయ వైద్య సేవలో 25 సంవత్సరాలు పనిచేశాడు. తన సేవలోనే అతను సంచలనాత్మక వైద్య ఆవిష్కరణ చేశాడు.

సర్ రోనాల్డ్ రాస్ 16 సెప్టెంబర్, 1932 స్వర్గస్తులైనారు. ఇలాంటి మహానుభావులను ఎల్లవేళల స్మరించుకుంటు వారి అడుగుజాడలలో నడవాలని సామాజిక కార్యకర్త డోన్ పి. మహమ్మద్ రఫి కోరారు.

# ఎపిలో హెచ్‌సిఎల్ భారీ విస్తరణ

## మరో 15 వేల ఉద్యోగాలకు అవకాశం : మంత్రి లోకేశ్‌తో ప్రతినిధుల భేటీ




అమరావతి,ఆంధ్ర ప్రగతి ఆగస్టు 20: ఏపీలో తన కార్యకలాపాలను భారీగా విస్తరించేందుకు హెచ్‌సీఎల్ సన్నాహాలు చేస్తోంది. ఐటీశాఖ మంత్రి నారా లోకేశ్‌తో భేటీ అయిన హెచ్‌సీఎల్ కార్పొరేట్ వైస్ ప్రెసిడెంట్ శివశంకర్, అసోసియేట్ వైస్ ప్రెసిడెంట్ శివప్రసాద్‌లు మరో 15వేల ఉద్యోగాల కల్పనకు సుముఖత వ్యక్తం చేశారు. గత తెలుగుదేశం ప్రభుత్వ హయాంలో ఏపీలో కార్యకలాపాలు ప్రారంభించిన హెచ్‌సీఎల్ సంస్థలో 4,500 మందికి ఉద్యోగాలు లభించాయి. విస్తరణ ద్వారా రాష్ట్రంలో మరో 5,500 మందికి ఉద్యోగాలు కల్పించాలని లక్ష్యంగా పెట్టుకున్నట్టు సంస్థ ప్రతినిధులు మంత్రికి వివరించారు. ఫేజ్ -2లో భాగంగా నూతన కార్యాలయం నిర్మాణం చేపట్టి మరో 10వేల మందికి ఉద్యోగ అవకాశాలు కల్పిస్తామని వెల్లడించారు. ఐటీలో ప్రస్తుతం అంతర్జాతీయంగా చోటుచేసుకున్న ట్రెండ్స్‌కు అనుగుణంగా అధునాతన సాంకేతిక సేవలను అందుబాటులోకి తేవడం ద్వారా పెద్ద ఎత్తున ఉద్యోగాలు కల్పించడానికి ప్రణాళికలు సిద్ధం చేస్తున్నట్టు వారు తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా చేపట్టబోతున్న స్కిల్ సెన్సస్, సిల్క్ డెవలప్‌మెంట్‌లో తాము కూడా భాగస్వామ్యం వహిస్తామని ప్రకటించారు. రాష్ట్రంలో 20లక్షల మందికి ఉద్యోగాలు కల్పించాలన్న ప్రభుత్వ లక్ష్యానికి తమవంతు సహాయ, సహకారాలు అందిస్తామని హామీ ఇచ్చారు. విస్తరణకు కావాల్సిన కొన్ని అనుమతులు, గత ప్రభుత్వం నిలిపివేసిన రాయితీలు విడుదల చేయాల్సిందిగా హెచ్‌సీఎల్ ప్రతినిధులు మంత్రి లోకేశ్ ని కోరారు. ఇదిలావుంటే ఆంధ్రప్రదేశ్‌లో కూటమి ప్రభుత్వం యువత ఉపాధి అవకాశాలపై దృష్టి సారించింది. వివిధ శాఖల్లో ఖాళీగా ఉన్న ప్రభుత్వ ఉద్యోగాలను క్రమంగా భర్తీ చేస్తోంది. ప్రైవేట్ రంగంలో ఉద్యోగాల కల్పన కోసం కంపెనీలతో చర్చలు జరుపుతోంది. ఐటీ శాఖ మంత్రి నారా లోకేశ్ వివిధ కంపెనీ ప్రతినిధులతో చర్చలు జరుపుతున్నారు. రాష్ట్రంలో కంపెనీలు నెలకొల్పి, స్థానికంగా ఉన్న యువతకు ఉపాధి అవకాశాల గురించి మాట్లాడుతున్నారు. ఆ క్రమంలో హెచ్‌సీఎల్ కంపెనీ ముందుకొచ్చింది. భారీ విస్తరణకు ప్రణాళికలు రచించింది. గతంలో 4500 మందికి ఉపాధి అవకాశాలు కల్పించారు. ఈ సారి 10 వేల మందికి ఉద్యోగం ఇస్తామని చెబుతోంది. మొత్తం 15 వేల మందికి ఉపాధి కల్పిస్తామని హెచ్‌సీఎల్ కంపెనీ ప్రతినిధులు చెబుతున్నారు. రాష్ట్ర ప్రభుత్వం నుంచి సహకారం అందజేయాలని హెచ్‌సీఎల్ కంపెనీ ప్రతినిధులు కోరగా.. అందుకు మంత్రి నారా లోకేశ్ సానుకూలంగా స్పందించారని తెలుస్తోంది

# గుట్టు చప్పుడు కాకుండా కోర్టు అనుమతి కోరడంలో ఆంతర్యం ఏంటి..?

**ఆంధ్ర ప్రగతి అమరావతి ఆగస్టు 20 :** విదేశాలకు వెళ్లేందుకు అనుమతి కోరుతూ ఏపీ మాజీ సీఎం జగన్, ఎంపీ విజయసాయిరెడ్డి దాఖలు చేసిన పిటిషన్‌పై సీబీఐ కోర్టులో విచారణ జరిగింది. తదుపరి విచారణను న్యాయస్థానం వాయిదా వేసింది. విదేశీ పర్యటనకు వెళ్లేందుకు అనుమతివ్వాలని కోరుతూ ఆంధ్రప్రదేశ్ మాజీ సీఎం జగన్ మోహన్ రెడ్డి, రాజ్యసభ ఎంపీ విజయసాయిరెడ్డి వేర్వేరుగా సీబీఐ కోర్టులో పిటిషన్లు దాఖలు చేశారు. జగన్ పిటిషన్‌పై కౌంటరు దాఖలుకు సీబీఐ సమయం కోరడంతో విచారణ బుధవారానికి వాయిదా పడింది. సెప్టెంబరులో యూకే వెళ్లేందుకు





జగన్ అనమతి కోరారు. విజయసాయిరెడ్డి పిటిషన్‌పై వాదానలు పూర్తి కాగా, తీర్పు ఈ నెల 30కి వాయిదా పడింది. సెప్టెంబరు, అక్టోబరులో యూరప్ వెళ్లేందుకు విజయసాయిరెడ్డి అనుమతి కోరారు.కూటమి ప్రభుత్వం ఏర్పాటు అనంతరం గత జగన్ పాలనలో జరిగిన అవినీతి అక్రమాలు, మట్టి ఇసుక చీప్ లిక్కర్ వంటి స్కాంలు దోపిడీ వెలుగు చూడటం.. వీటిపై ప్రభుత్వం విచారణ చేపడుతుండటంతో, ఎప్పటికైనా సీబీఐ ఈడీ, సీఐడీ దర్యాప్తు చేసి సోదాలు నిర్వహించే అవకాశం ఉన్న నేపథ్యంలో వీరు యూరప్ పర్యటన కు అనుమతి కోరడం పలు అనుమానాలకు దారి తీస్తుంది. అవినీతి సొమ్ము బయట పడితే ప్రభుత్వం స్వాదీనం చేసుకునే అవకాశం లేకుండా దోచుకున్న సొమ్మును దాచుకోవడానికి వెళ తున్నారని అనుమానాలు వ్యక్తం అవుతున్నాయి.

గుట్టు చప్పుడు కాకుండా కోర్టు అనుమతి కోరడం ఈ అనుమానాలకు బలం చేకూరుతోంది.

# జగన్ అక్రమాస్తుల కేసు విచారణ సెప్టెంబర్ 17కు వాయిదా

అమరావతి,ఆంధ్ర ప్రగతి ఆగస్టు 20:

మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్ రెడ్డి అక్రమాస్తుల కేసుల విచారణ మరోసారి వాయిదా పడింది. జగన్ అక్రమాస్తుల కేసుల విచారణను వేగవంతం చేయాలన్న పిల్‌పై తెలంగాణ హైకోర్టులో మంగళవారం విచారణ జరిగింది. జగన్ కేసులప త్వరితగతిన విచారణ జరపాలని హరిరామ జోగయ్య పిల్ దాఖలు చేశారు. ఇప్పటికే జగన్‌తో పాటు సీబీఐకి తెలంగాణ హైకోర్టు నోటీసులు జారీ చేసింది. ప్రజాప్రతినిధుల కేసులను త్వరితగతిన జరపాలని సుప్రీంకోర్టు ఆదేశాలున్నాయని పిటిషనర్ వాదించారు. ఈ క్రమంలో పిటిషన్లపై విచారణను సెప్టెంబర్ 17కు తెలంగాణ హైకోర్టు వాయిదా వేసింది.

మరోవైపు ఏపీ మాజీ సీఎం జగన్ అక్రమాస్తుల కేసులో కీలక పరిణామం చోటుచేసుకుంది. కేసు విచారణ నుంచి జస్టిస్ సంజయ్ కుమార్ తప్పుకొంటున్నట్టు ప్రకటించిన విషయం తెలిసిందే.. జగన్ అక్రమాస్తుల కేసులకు సంబంధించి నమోదైన సీబీఐ కేసుల్లో తీర్పు వెలువడిన తర్వాతే ఈడీ కేసుల్లో తీర్పులు ఇవ్వాలని గతంలో తెలంగాణ హైకోర్టు ఆదేశించింది. సీబీఐ, ఈడీ కేసులను విడివిడిగా లేదా సమాంతరంగా విచారించినా ఆ పద్ధతినే అనుసరించాలని అప్పట్లో స్పష్టం చేసింది. హైకోర్టు తీర్పును గతేడాది మే నెలలో ఈడీ సుప్రీంకోర్టులో సవాల్ చేసింది. ఆగస్టు 14న ఈడీ పిటిషన్లపై సుప్రీంకోర్టులో విచారణ జరిగింది. జస్టిస్ సంజీవ్ ఖన్నా, జస్టిస్ సంజయ్ కుమార్‌లతో కూడిన ద్విసభ్య ధర్మాసనం విచారణ చేపట్టింది. అయితే.. కేసు ప్రారంభమైన వెంటనే తాను విచారణ నుంచి తప్పుకొంటున్నానని జస్టిస్ సంజయ్ కుమార్ స్పష్టం చేశారు. వాదనలు వినిపించేందుకు ఇరుపక్షాల న్యాయవాదులు సిద్ధమవగా జస్టిస్ సంజీవ్ కుమార్ లేని ధర్మాసనం ముందు పిటిషన్‌ను లిస్ట్ చేయనున్నట్టు జస్టిస్ సంజీవ్ ఖన్నా వెల్లడించారు. సెప్టెంబరు 2 నుంచి మొదలయ్యే వారంలో సీజేఐ ఆదేశాల మేరకు మరో ధర్మాసనం ముందు లిస్ట్ చేయాలని ఆయన ఆదేశించారు.

ప్రతి అక్షరం ప్రజాహితం
ఆంధ్రప్రగతి
తెలుగు దినపత్రిక
బుధవారం 21 ఆగష్టు 2024

## మంత్రిఎన్ఎండి ఫరూక్ ని మర్యాదపూర్వకంగా కలిసిన అహెలెహదీస్ జమాత్ సభ్యులు

ఆంధ్ర ప్రగతి నంద్యాల ఆగస్టు 20:
అహెలెహదీస్ జమాత్ సభ్యులు ఆంధ్రప్రదేశ్ తాడేపల్లిగూడెం నుంచి న్యాయశాఖ మరియు మైనారిటీ సంక్షేమ శాఖ మంత్రి ఎన్ఎండి ఫరూక్ ని మర్యాదపూర్వకంగా వారి కార్యాలయం నందు మర్యాదపూర్వకంగా శాలువా తో సన్మానించారు మరియు పవిత్రమైన ఇస్లాం పట్టణ పుస్తకాలను వారికి కానుకగా ఇవ్వడం జరిగింది.ఈ సందర్భంగా మంత్రివర్యులు ఎన్ఎండి ఫరూక్ గారు మాట్లాడుతూ తాడేపల్లిగూడెం నుంచి నన్ను కలవడానికి వచ్చినందుకు చాలా సంతోషంగా ఉందని సంతోషం వ్యక్తం చేశారు. మరియు సభ్యులను అడిగి వారి సమస్యలను తెలుసుకోవడం జరిగింది అలాగే అన్ని విధాలుగా ప్రభుత్వం మీకు తోడుగా ఉంటుందని హామీ ఇచ్చారు.ఈ కార్యక్రమంలో ఫజ్లు రెహమాన్ ఉమ్రి ప్రెసిడెంట్ (జమాత్ అహిలే హదీస్) , ఆఫీస్ అబ్దుల్ గఫార్ ఉమ్రీ సెక్రటరీ షారుక్ ఖాన్ ట్రెజలరీ అబ్దుల్ కరీం వైస్ ప్రెసిడెంట్ ఫర్హాతుల్లా జనరల్ సెక్రటరీ ఇర్ఫాన్ జాయింట్ సెక్రెటరీ అబ్దుల్ జబ్బర్ జమాలుద్దీన్ ఉమ్రీ నంద్యాల కు చెందిన సయ్యద్ ఇక్బాల్ హుస్సేన్ నంద్యాల టౌన్ ప్రెసిడెంట్ జొమాతే అల్హదీస్ ఎన్ఎండి ఫయాజ్ తౌహీద్ మసీద్ ప్రెసిడెంట్ , అబ్దుల్ సలాం ముబారక్ మసీద్ ప్రెసిడెంట్,ఎస్ జాకీర్ తౌహీద్ మసీద్ వైస్ ప్రెసిడెంట్,ఎస్ అబ్దుల్లా సెక్రటరీ,అప్సర్ దాదాభాష,మా భాష,మనోహర్ ఖాన్ ఫరీద్ రషీద్ తదితరులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

## మంత్రి ఫరూక్ చేతుల మీదుగా అభినందన ప్రశంసా పత్రాలను అందుకున్న టీడీపీ సభ్యులు





ఆంధ్ర ప్రగతి నంద్యాల ఆగస్టు 20:

తెలుగుదేశం పార్టీ అఫీషియల్ యాప్ మన టిడిపి యాప్ ను విస్తృతంగా వినియోగించి తెలుగుదేశం పార్టీ సమాచారాన్ని కార్యక్రమాలను ప్రజలకు చేరవేయడంలో ముఖ్యపాత్ర పోషించి, మనటిడిపి యాప్ లో 1,00,000 కు పైగా పాయింట్లు సాధించిన నంద్యాల నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ సోషల్ మీడియా కార్యకర్తలకు తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు, రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు అలాగే తెలుగుదేశం పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి రాష్ట్ర ఐటీ శాఖ మంత్రి నారా లోకేష్ అభినందన ప్రశంస పత్రాలను పంపించడం జరిగింది. ఈ పత్రాలను రాష్ట్ర మైనార్టీ సంక్షేమ మరియు న్యాయ శాఖ మంత్రి ఎన్.ఎండి.ఫరూక్ చేతుల మీదుగా సభ్యులకు అందజేయడం జరిగింది.

ఈ సందర్భంగా మంత్రి ఫరూక్ మాట్లాడుతూ తెలుగుదేశం పార్టీ కార్యక్రమాలను మనటిడిపి ఆప్ ద్వారా విస్తృతంగా ప్రజల్లో అవగాహన కల్పించినందుకు పార్టీ గెలుపులో ముఖ్యపాత్ర పోషించిన ప్రతిఒక్క టీడీపీ సోషల్ మీడియా కార్యకర్తలకు శుభాకాంక్షలు తెలియజేశారు అలాగే ఇక ముందు కూడా పార్టీ కోసం ఇలాగే పని చేయాలని తెలియజేశారు. ఈరోజు ప్రశంసా పత్రాలు అందుకున్నటువంటి ప్రతి ఒక్క టీడీపీ కార్యకర్తకు అభినందనలు తెలియజేస్తూ పార్టీ కోసం పని చేస్తే తప్పకుండా వారికి పార్టీలో తగిన స్థానం మరియు గుర్తింపు ఉంటుందని చెప్పి దానికి ఈ యొక్క సంఘటనే ఉదాహరణ అని తెలియజేసారు.

**మంత్రి ఎన్ ఎం డి ఫరూక్ చేతులమీదుగా ప్రశంసాపత్రాలు అందుకున్న వారు**

1.నంద్యాల నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ ఐటీడీపీ అధ్యక్షులు షేక్ బాబా ఫక్రుద్దీన్,
2.నంద్యాల 41వ వార్డు టిడిపి నాయకులు సూలం శ్రీనివాసులు (బుజ్జి),
3.39 వ వార్డు టీడీపీ నాయకులు ఎన్.ఎండి.రఫీ,
4.నందమూరినగర్ టీడీపీ నాయకులు మరాఠా సూరి,
5.అయ్యలూరు గ్రామ టీడీపీ నాయకులు ఫరూక్,
6.పోలూరు గ్రామ టీడీపీ నాయకులు అరాఫత్,
7.7 వ వార్డు టీడీపీ నాయకులు జబివుల్లా,
8.యాళ్ళూరు టీడీపీ నాయకులు లింగేశ్వర్ రెడ్డి తదితరులు ప్రశంస పత్రాలు అందుకున్న వారిలో ఉన్నారు.ఈ కార్యక్రమంలో టిడిపి రాష్ట్ర కార్యదర్శి తులసి రెడ్డి మరియు టిడిపి నాయకులు పాల్గొన్నారు.

## మంత్రి ఎన్ఎండి ఫరూక్ ని మర్యాదపూర్వకంగా కలిసిన ఉర్దూ డిప్యూటీ ఇన్స్పెక్టర్ షేక్ హస్ముద్దిన్



ఆంధ్ర ప్రగతి నంద్యాల ఆగస్టు 20:
నంద్యాల జిల్లా లో ఉర్దూ పాఠశాలల బలోపేతం చేయుటకు ఉర్దూ డిప్యూటీ ఇన్స్పెక్టర్ ఆఫ్ ఉర్దూ పోస్టు కు నియమితులైన షేక్ హస్ముద్దిన్ ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర న్యాయ శాఖ మరియు మైనార్టీ సంక్షేమ శాఖ మంత్రివర్యులు ఎన్ఎండి ఫరూక్ గారిని మర్యాదపూర్వకంగా వారి కార్యాలయం నందు కలవడం జరిగింది. ఆంధ్రప్రదేశ్ ఉర్దూ టీచర్స్అసోసియేషన్ తరుపున న్యాయ శాఖ మరియు మైనారిటీ సంక్షేమ శాఖ మంత్రి ఎన్ఎండి ఫరూక్ ని దీనికి కృషి చేసిన జిల్లా విద్యా శాఖాధికారి కి ధన్యవాదములు తెలిపారు మరియు ఉర్దూ డీ. ఐ గా బాధ్యతలు చేపట్టిన షేక్ హస్ముద్దిన్ కి ఆంధ్రప్రదేశ్ ఉర్దూ టీచర్స్ అసోసియేషన్ తరుపున అభినందనలు తెలిపారు. ఉర్దూ పాఠశాలలు, ఉర్దూ విద్యార్థులు, ఉర్దూ ఉపాధ్యాయులు ఎదుర్కొంటున్న సమస్యలను పరిష్కరించుటకు కృషి చేస్తారని నూతనంగా నియమూర్తులైన ఉర్దూ డిప్యూటీ ఇన్స్పెక్టర్ ఆఫ్ ఉర్దూ పోస్టు షేక్ హస్ముద్దిన్ తెలిపారు.

## ఐఎంఏ మిషన్ పింక్ హెల్త్ ఆధ్వర్యంలో విద్యార్థినులకు ఆరోగ్య అవగాహన





ఆంధ్ర ప్రగతి నంద్యాల ఆగస్టు20:
నంద్యాల ఐఎంఏ అనుబంధ విభాగం మిషన్ పింక్ హెల్త్, రామకృష్ణ డిగ్రీ కళాశాల ఎన్.ఎస్.ఎస్. విభాగం ఆధ్వర్యంలో, మంగళవారం రామకృష్ణ డిగ్రీ కళాశాల వివేకానంద ఆడిటోరియంలో కళాశాల విద్యార్థినులకు వివిధ ఆరోగ్య అంశాలపై అవగాహన సదస్సు నిర్వహించారు.నంద్యాల ఐఎంఏ అధ్యక్షురాలు డాక్టర్ వసుధ రాణి, నంద్యాల మిషన్ పింక్ హెల్త్ అధ్యక్షురాలు డాక్టర్ అరుణ కుమారిల నిర్వహణలో జరిగిన ఈ సదస్సులో నెలసరి రుతుస్రావ సమయంలో తీసుకోవలసిన పరిశుభ్రత జాగ్రత్తలు, రుతుస్రావ సమస్యలపై డాక్టర్ నెరవాటి అరుణకుమారి, కౌమార బాలికలలో అండాశయ సమస్యలపై డాక్టర్ పెసల సునీత, థైరాయిడ్ సమస్యలపై డాక్టర్ స్ఫూర్తి, బాలికలలో రక్తహీనత అంశంపై డాక్టర్ తనూజ, సోషల్ మీడియా ప్రభావం పై డాక్టర్ వసుధ రాణి, ఆపత్కర సమయంలో స్వీయ రక్షణ గురించి డాక్టర్ లక్ష్మీ సౌజన్య వివరించారు.
ఈ కార్యక్రమంలో రామకృష్ణ విద్యా సంస్థల చైర్మన్ డాక్టర్ రామకృష్ణారెడ్డి, ఐఎంఏ రాష్ట్ర మాజీ అధ్యక్షులు డాక్టర్ రవి కృష్ణ, రామకృష్ణ కళాశాలల అడ్మినిస్ట్రేటివ్ ఆఫీసర్ ప్రగతి రెడ్డి, నంద్యాల మహిళా వైద్య విభాగం వైద్యులు డాక్టర్ నర్మదా, డాక్టర్ సుష్మ, కళాశాల మహిళా అధ్యాపకులు లలితా సరస్వతి, కృష్ణవేణి, రమణమ్మ, లక్ష్మీ ప్రసన్న , అధిక సంఖ్యలో విద్యార్థినులు పాల్గొన్నారు.
సదస్సులో పాల్గొన్న వైద్యులను కళాశాల తరపున డాక్టర్ రామకృష్ణారెడ్డి, ప్రగతి రెడ్డి శాలువా, జ్ఞాపికలతో సత్కరించారు.

## నంద్యాల జిల్లా ప్రభుత్వ ఆసుపత్రిలోని సమస్యలు పై జిల్లా కలెక్టర్ కు వినతిపత్రం



ఆంధ్ర ప్రగతి నంద్యాల ఆగస్టు 20:
నంద్యాల జిల్లా ప్రభుత్వ ఆసుపత్రిలోని సమస్యలు పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ కి సమస్యలతో కూడిన వినతి పత్రం ఇచ్చిన సిపిఎం నంద్యాల పట్టణ కార్యదర్శి పుల్ల నరసింహ సెక్రటేరియట్ సభ్యుడు గౌస్, దర్శనం లక్ష్మణ్ నాయకులు బాల వెంకట్, ఎస్. శివ ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ నంద్యాల జిల్లా ప్రభుత్వ ఆసుపత్రి ఇప్పుడు జిల్లా ఆసుపత్రి అయింది. జిల్లా నలుమూల నుండి వేలాది మంది రోగులు హాస్పిటల్ కి వస్తున్నారు. కావున రోగులకు సరైన సౌకర్యాలు లేక ఇబ్బంది పడుతున్నారు. కావున వారికి సరైన సౌకర్యాలు కల్పించాలని తమరిని కోరుతున్నాము.ఈ సమస్యలు పరిష్కరించవలసిందిగా పేషంట్ సహాయకులకు సరైన రేకుల షెడ్డు ఏర్పాటు చేయాలి.పేషంట్ సహాయకులకు తాగడానికి, కాళ్లు, చేతులు కడుక్కోవడానికి సరైన నీటి సౌకర్యం లేదు కావున నీటి సౌకర్యాన్ని ఏర్పాటు చేయాలి.హాస్పిటల్ నందు పార్కింగ్ సరిపోవటం లేదు కావున పార్కింగ్ ను ప్రత్యేకంగా స్థలాన్ని కేటాయించి పార్కింగ్ సౌకర్యాన్ని కల్పించాలి.పెరిగిన రోగులకు అనుగుణంగా సెక్యూరిటీ మరియు శానిటేషన్ సిబ్బందిని పెంచాలి.ఓపీ ప్రస్తుత పద్ధతిలో చాలా ఆలస్యం జరుగుతుంది. వృద్ధులు,రోగులకు చాలా ఇబ్బంది పడుతున్నారు. కావున ఓపి పద్ధతిని మార్చాలి.హాస్పటల్లో సులబ్ కాంప్లెక్స్ ఏర్పాటు చేయాలి.హాస్పిటల్ లో కార్డియాలజి డాక్టర్ను ఏర్పాటు చేయాలి. భవిష్యత్తులో కార్డియాలజి, న్యూరాలజీ భాగాలను ఏర్పాటు చేయాలి.సీటి స్కానింగ్ ఎమ్మారై స్కానింగ్ రోజుల్లో కొంతమందికి మాత్రమే చేస్తున్నారు. అందరికీ చేసేలా చర్యలు తీసుకోవాలి.హాస్పటల్లో మందుల కొరత బాగా ఉంది. అలాగే చేతులకు పెట్టే ఐవి క్యాన్ల మరియు కాటన్ లు చాలా తక్కువగా ఉన్నాయి. వాటి కొరత కూడా తీర్చాలి. ఈ డిమాండ్లు నెరవేర్చాలని భారత కమ్యూనిస్టు పార్టీ గా మిమ్మల్ని కోరుతున్నాము. లేని పక్షాన ఆందోళన చేపడతామని ఆయన అన్నారు.

## ట్రాఫిక్ నియంత్రణ కొరకు విజిబుల్ పోలీసింగ్ నిర్వహిస్తున్న పోలీసులు



ఆంధ్ర ప్రగతి
నంద్యాల ఆగస్టు 20:

నంద్యాల జిల్లా ఎస్పీ అధిరాజ్ సింగ్ రాణా ఆదేశాల నంద్యాల జిల్లా లోని వివిధ పోలీస్ స్టేషన్స్ పరిది లో విజిబుల్ పోలీసింగ్ మరింత కట్టుదిట్టం చేసి ప్రత్యేకంగా పోలీసు బృందాలను ఏర్పాటు చేసినారు.దీనిలో భాగంగా నంద్యాల జిల్లాలో ముఖ్య కూడలి నందు లా %ఽ% ఆర్డర్ మరియు ట్రాఫిక్ పోలీసులు ముమ్మరంగా వాహనాల తనిఖీలు చేస్తూ, మోటార్ వాహనాలు చట్టం ప్రకారం నియమ నిబంధనలను పాటించని వారిపై కేసులు నమోదు చేస్తున్నారు. అలాగే ట్రాఫిక్ నియంత్రణ చేస్తున్నారు.ప్రతి రోజు జిల్లా అంతట విజిబుల్ పోలీసింగ్ నిర్వహణ జరుగుతుంది.ఈ విజిబుల్ పోలీసింగ్ లో వాహన చోదకులు ట్రిపుల్ రైడింగ్, వాహనానికి సరైన నెంబర్ ప్లేట్లు లేనివారిని, వాహన సంబంధిత రికార్డులు లేనివారిని, హెల్మెట్ లేకుండా మోటార్ సైకిల్ నడిపే వ్యక్తులను, సెల్ ఫోన్ డ్రైవింగ్,మరియు రాష్ డ్రైవింగ్ చేసే వారిని గుర్తించి జరిమానా విదించడంతో పాటు వారికి జిల్లా పోలీస్ అధికారులచే రోడ్డు భద్రతా, మోటార్ వాహనాల చట్టం నియమ నిబంధనలు గురించి,యువత చెడుమార్గం వైపు మల్లకుండా అవగాహన చేస్తున్నారు.జిల్లాలో రోడ్డు ప్రమాదాల నివారణకు గుర్తించిన బ్లాక్ స్పాట్స్ ల వద్ద స్పీడ్ బ్రేకర్లు సూచించేలా హెచ్చరికల బోర్డులు గమనించాలని ,జాతీయ రహదారులపై స్పీడ్ గన్స్ తో వేగ నియంత్రణకు కృషి చేయాలన్నారు. డ్రంకన్ అండ్ డ్రైవ్, మైనర్ డ్రైవింగ్ లపై ప్రధానంగా దృష్టి ఉంచి నివారణకు కృషి చేస్తున్నామన్నారు . వీటితో పాటు హెల్మెట్, సీటు బెల్టు ధరించేలా చర్యలు తీసుకోవాలన్నారు. మద్యం సేవించి వాహనాలు నడపకుండా ఉండేలా, ఫోన్లో మాట్లాడుతూ డ్రైవ్ చేయకుండా, పరిమితికి మించి ప్రయాణీకులు వాహనాల్లో వెళ్ళకుండా పలు జాగ్రత్తలు చేపడితే దాదాపు రోడ్డు ప్రమాదాలను నియంత్రించవచ్చన్నారు .వాహనదారులు ట్రాఫిక్ పోలీసుల నిబంధనలు, సూచనలు పాటిస్తూ, ఇతరులకు ఇబ్బందులు కలిగించకుండా గమ్యాలకు క్షేమంగా చేరాలని, ప్రాణనష్టం జరగకుండా తమ ప్రాణాలను రక్షించుకోవాలని ఈ సంధర్భంగా పోలీసు అదికారులు తెలియజేశారు.కావున వాహనాలు నడిపే ప్రతి ఒక్కరూ రోడ్డు భద్రతా, మోటార్ వాహనాల చట్టం నియమ నిబంధనలు ప్రకారం నడుచుకోవాలని పోలీసు అదికారులు తెలియజేశారు.

## విద్యార్థినిలకు నాణ్యమైన ఆహారం అందించాలి

-ఎస్సై రామ్మోహన్ రెడ్డి.



ఆంధ్ర ప్రగతి మహానంది, ఆగస్టు 20:
హాస్టల్లల్లోని విద్యార్థినిలకు నాణ్యమైన ఆహారం అందించాలని మహానంది ఎస్సై ఏం రామ్మోహన్ రెడ్డి పేర్కొన్నారు.మంగళవారం మహానంది మండలంలోని తిమ్మాపురం, అబ్బీపురం గ్రామాల్లోని మోడల్ స్కూల్ గర్ల్స్ హాస్టల్, కస్తూరిబా గాంధీ స్కూల్ హాస్టల్లను ఆయన సందర్శించి, పరిశీలించారు. ఈ సందర్భంగా హాస్టళ్లలో విద్యార్థినిలకు నాణ్యమైన ఆహారం అందించాలని వార్డెన్ లను ఆదేశించారు. విద్యార్థినిలకు ఫుడ్ పాయిజన్ కాకుండా తగు జాగ్రత్తలు, పాటిస్తూ, సుచిగా శుభ్రంగా, రుచికరమైన ఆహారాన్ని అందించాలన్నారు. వంటశాల చుట్టూ పరిశుభ్రంగా ఉంచుకోవాలని,హాస్టల్ వద్ద ఉన్న భద్రతా ఏర్పాట్లును ఆయన పరిశీలించి, హాస్టల్స్ నందు సిసి కెమెరాలు ఏర్పాటు చేసుకోవాలని సూచించారు.ఈ ఈ కార్యక్రమంలో మహానంది పోలీస్ సిబ్బంది, హాస్టల్ వార్డెన్లు పాల్గొన్నారు.

## కోల్ కత్తా వైద్యురాలి సంఘటనపై రామకృష్ణ డిగ్రీ కళాశాల విద్యార్థినుల నిరసన




ఆంధ్ర ప్రగతి నంద్యాల ఆగస్టు 20:
ఆగస్టు 9వ తేదీ కోల్ కత్తా ఆర్ జి కర్ వైద్య కళాశాల ఆసుపత్రిలో వైద్యురాలిపై అత్యాచారం జరిపి హత్య చేసిన సంఘటనపై మంగళవారం రామకృష్ణ డిగ్రీ కళాశాల విద్యార్థినులు కొవ్వొత్తులతో నిరసన తెలిపి వైద్యులకు సంఘీభావం ప్రకటించారు. రామకృష్ణ డిగ్రీ కళాశాల వివేకానంద ఆడిటోరియంలో జరిగిన ఈ కార్యక్రమంలో రామకృష్ణ విద్యా సంస్థల చైర్మన్ డాక్టర్ రామకృష్ణారెడ్డి, ఐఎంఏ రాష్ట్ర మాజీ అధ్యక్షులు డాక్టర్ జి రవికృష్ణ, నంద్యాల ఐ ఎం ఏ అధ్యక్షురాలు డాక్టర్ వసుధ రాణి, రామకృష్ణ కళాశాలల అడ్మినిస్ట్రేటివ్ ఆఫీసర్ ప్రగతి రెడ్డి, కళాశాల ప్రిన్సిపల్ సుబ్బయ్య,నంద్యాల ఐఎంఏ మహిళా వైద్యులు డాక్టర్ నర్మదా,డాక్టర్ అరుణకుమారి, డాక్టర్ లక్ష్మీ సౌజన్య, డాక్టర్ సుష్మ,డాక్టర్ సునీత,డాక్టర్ తనూజ,డాక్టర్ స్ఫూర్తి, కళాశాల మహిళా అధ్యాపకులు లలితా సరస్వతి,కృష్ణవేణి ,రమణమ్మ ,లక్ష్మీ ప్రసన్న పాల్గొన్నారు. ఈ సందర్భంగా ప్రగతి రెడ్డి మాట్లాడుతూ వైద్యురాలి సంఘటనలో నిందితులకు కఠిన శిక్ష పడేలా చూడాలని, ఇటువంటి సంఘటనలు పునరావృతం కాకుండా చూసుకోవాలని, వైద్యులకు ఆసుపత్రులలో రక్షణ వాతావరణం కల్పించాలని కోరుతూ తమ కళాశాల విద్యార్థినులు కొవ్వొత్తులతో నిరసన తెలియజేశారని చెప్పారు. తమ కళాశాల తరపున వైద్యులకు సంఘీభావం ప్రకటిస్తున్నామన్నారు.

ప్రతి అక్షరం ప్రజాహితం
ఆంధ్రప్రగతి
తెలుగు దినపత్రిక



# 100 రోజుల ప్రణాళిక లక్ష్యాలను సాధించండి

## -క్షేత్రస్థాయి సిబ్బందిని ఆదేశించిన జిల్లా కలెక్టర్ రాజకుమారి గణియా.

ఆంధ్ర ప్రగతి నంద్యాల, ఆగస్టు 20:
ప్రభుత్వ ప్రాధాన్యత కార్యక్రమాలను ప్రజల్లోకి విస్తృతంగా తీసుకెళ్లి నిర్దేశించిన లక్ష్యాలను నాణ్యతతో గడువులోగా పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ జి. రాజకుమారి క్షేత్రస్థాయి స్థాయి అధికారులను ఆదేశించారు. మంగళవారం కలెక్టరేట్లోని సెంటినరీ హాల్లో 100 రోజుల ప్రణాళిక అమలు తీరుపై ఎంపీడీవోలు, ఆర్డబ్ల్యూఎస్, పంచాయతీరాజ్, హౌసింగ్ తదితర ఇంజనీరింగ్ అధికారులతో కలెక్టర్ సుదీర్ఘ సమీక్ష నిర్వహించారు.
ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ జి. రాజకుమారి మాట్లాడుతూ వందరోజుల ప్రణాళికలో భాగంగా ప్రభుత్వం నిర్దేశించిన ప్రాధాన్యత కార్యక్రమాలకు అధిక ప్రాధాన్యత నిచ్చి నిర్ణీత కాలపరిమితిలోగా నాణ్యతతో పూర్తి చేసేందుకు క్షేత్రస్థాయి అధికారులు ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని ఆదేశించారు. జిల్లాలో 20 లక్షల మంది జనాభా ఉంటే అన్ని కేటగిరీల సిబ్బంది కలిపి 20,000 మంది పనిచేస్తున్నామని... ఎవరికీ లేని అవకాశం మనకు వచ్చిందని.... ఈ అవకాశాన్ని చక్కగా సద్వినియోగం చేసుకుని జాగ్రత్తగా, అంకిత భావంతో విధులు నిర్వహించాలన్నారు. అప్పగించిన పనులను అంకెల గారడిగా కాకుండా నాణ్యతతో సమర్ధవంతంగా నిర్వహించి ఉత్తమ అధికారిగా పేరు తెచ్చుకోవాలన్నారు. జిల్లాలో అపారమైన వనరులున్నాయని వాటిని సమర్థవంతంగా వినియోగించుకొని జిల్లాభివృద్ధికి చిత్తశుద్ధితో కృషి చేయాలన్నారు. మండలంలో జరిగే ప్రతి యాక్టివిటీ ఎంపీడీఓల ద్వారానే జరగాలని ప్రజల అవసరాలను గుర్తించి వందరోజుల ప్రణాళికలో చేపట్టిన అంశాలపై పూర్తిస్థాయి దృష్టి సారించాలన్నారు.
5 సంవత్సరాలలో ఏ విధమైన అభివృద్ధి జరగాలి, స్వాతంత్రం సిద్ధించి వంద సంవత్సరాల తర్వాత 2047 నాటికి ఏ విధంగా ఉండాలన్న వాటిపై ప్రభుత్వం దృష్టి సారించి డాక్యుమెంట్ తయారు చేస్తోందన్నారు. చేపట్టిన లక్ష్యాలన్నీ గ్రౌండ్ స్థాయి నుంచి మొదలై విజయవంతం కావడానికి క్షేత్రస్థాయి సిబ్బంది విశేష కృషి చేయాలన్నారు. సామాజిక అభివృద్ధిలో వెనుకబడి ఉన్నామని.... అందరం కలిసి ఉండటమే అభివృద్ధి అన్నారు. ఇళ్ల నిర్మాణంలో భాగంగా ప్రతిరోజు కనీసం రెండు చొప్పున పూర్తి చేస్తూ పురోగతి సాధించాలని హౌసింగ్ అధికారులను ఆదేశించారు. విజయవాడ ప్రధాన కార్యాలయం నుండి ఇళ్ల నిర్మాణాల ప్రగతిలో రెడ్ మార్క్ చూపిస్తుంటారని గ్రీన్ మార్క్ వచ్చేలా పనిచేయాలని కలెక్టర్ సూచించారు. ఎంపీడీవోలు ప్రతి డిపార్ట్మెంట్ ను కోఆర్డినేట్ చేసుకుంటూ పని చేయాలని ఆమె సూచించారు. పిఎం జన్మన్ కింద 488 గృహాలు మంజూరు అయ్యాయని ప్రతి ఇంటికి 2.39 లక్షల యూనిట్ కాస్ట్ ఉంటుందని ఆమె తెలిపారు. ఇల్ల నిర్మాణాల ప్రగతిపై ప్రతి వారం సమీక్షిస్తానన్నారు. 100 డేస్ యాక్షన్ ప్లాన్ లో భాగంగా ప్రతిరోజు 10 గృహాలు కన్వర్షన్ స్టేజ్, 14 గృహాలు పూర్తిస్థాయి దిశకు రావాలని ఇంజనీరింగ్ అధికారులను ఆమె ఆదేశించారు. రోడ్లకు ఇరువైపులా ఉన్న చెత్తాచెదారాన్ని తొలగించేందుకు పంచాయతీ సెక్రటరీలు ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలన్నారు. విధులు సక్రమంగా నిర్వహించకపోతే దండన తప్పదు అన్నారు. అప్లోడ్ చేసిన ఫోటోలనే పదేపదే చేసి తప్పుకోవడం సరికాదన్నారు. అలాగే క్లోరినేషన్ బ్లీచింగ్ కొంటున్న సమయంలో ప్రతి బ్యాంకుకు ఒక రేట్ ఫిక్స్ చేయాలని పంచాయతీరాజ్ అధికారులను సూచించారు. ప్రతి ఈఓఆర్డి, పంచాయతీ సెక్రటరీ తో ఫోటోలు అప్లోడ్ చేయించి కరెక్ట్ గా ఉందా లేదా అని సరిచూసుకోవాలని తెలిపారు. ప్రతి ఈవోఆర్డి పనితీరు మెరుగుపరచాలని ఆమె సూచించారు. చెత్త నుండి సంపద సృష్టించాలని పనిచేస్తున్న ప్రతి షెడ్డు అందుబాటులోకి రావాలని ఆమె తెలిపారు. ఓడిఎఫ్ ప్లస్ పై ప్రత్యేక దృష్టిసారించి ప్రతి ఇంటిలో నిర్మించిన మరుగుదొడ్డి వినియోగంలోకి వచ్చేలా




నీటి సదుపాయాన్ని ఏర్పాటు చేయాలని ఆర్డబ్ల్యూఎస్ అధికారులను ఆదేశించారు. బేతంచర్ల లో బీసీ వెల్ఫేర్ హాస్టల్లో 65 మంది పిల్లలు బయట టాయిలెట్ కి వెళ్తున్నారని.. త్వరితగతిన టాయిలెట్స్ ఏర్పాట్లు చేయాలన్నారు. మండల స్థాయి అధికారులు, అంగన్వాడీలు హాస్టళ్లను తనిఖీ చేసి పిల్లలతో పాటు ఒకరోజు భోజనం చేయాలని ఆమె అధికారులకు సూచించారు.
ప్రతి ఏపీవో ఉదయం ఆరున్నర గంటలకు ఫీల్డ్ లో ఉంటూ పని కావాలని అడిగిన వారందరికీ పనులు కల్పించేలా చర్యలు తీసుకోవాలన్నారు. జిల్లాలో ప్యాపిలి, బేతంచెర్ల, బండి ఆత్మకూరు మండలాలు పనితీరు 60 శాతం ఉందని ఇంకా మెరుగుపరుచుకోవాలని ఆమె తెలిపారు. ప్రతి క్షేత్రస్థాయి అధికారి ఎంతో కష్టపడితే తప్ప యావరేజ్ రేట్ రాదని చాలా కష్టపడాలని ఆమె ఈ సందర్భంగా తెలిపారు. రాష్ట్రంలో 26 జిల్లాలో 23 జిల్లాలు బాగా పనిచేస్తున్నాయని కింద నుండి 3వ స్థానంలో యావరేజ్ రేట్ వున్నట్లు కలెక్టర్ తెలిపారు. ఈ సమావేశంలో జిల్లా పంచాయతీ అధికారి మంజులవాణి, డ్వామా పిడి రామచంద్రారెడ్డి, హౌసింగ్ పిడి వెంకటసుబ్బయ్య, పంచాయతీరాజ్ ఇంజనీరింగ్ అధికారులు ఆర్డబ్ల్యూఎస్ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## హత్యాచార ఘటనపై సమగ్రమైన విచారణ చేసి

# నిందితులను కఠినంగా శిక్షించాలి

ఆంధ్ర ప్రగతి నంద్యాల ఆగస్టు 20:
నంద్యాల పట్టణంలో ఎస్ఎఫ్ఐ డివైఎఫ్ఐ ఆధ్వర్యంలో కోల్కత్తాలో జూనియర్ డాక్టర్ పై అత్యాచారం చేసినా వారిని కఠినంగా శిక్షించాలని కోరుతూ ర్యాలీ అనంతరం ధర్నా కార్యక్రమం చేయడం జరిగింది. ఈ సందర్భంగా ఎస్ఎఫ్ఐ జిల్లా కన్వీనర్ ఎంఆర్ నాయక్, డివైఎఫ్ఐ పట్టణ కార్యదర్శి ఎస్. శివ మాట్లాడుతూ ఆర్.జి కార్ ఆసుపత్రిలో పీజీ డాక్టర్ రాత్రి రెండు గంటల వరకు వైద్య సేవలు అందించి రెస్ట్ తీసుకోవడానికి రూమ్ లేకపోవడంతో సెమినార్ హాల్లో నిద్రిస్తుంటే కలకత్తా పోలీస్ విభాగంలో కాంట్రాక్ట్ పోలీసుగా పనిచేస్తున్న వ్యక్తి అతనితోపాటు బృందం వెళ్లి రేప్ చేసి హత్య చేసిన ఘటనపై దేశవ్యాప్తంగా ఆందోళన చేస్తున్న జూనియర్ డాక్టర్లు, పీజీ డాక్టర్లు చేస్తున్న డిమాండ్లను కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు తక్షణమే స్పందించి పరిష్కరించాలని డిమాండ్ చేశారు. మెడికల్ కళాశాలలు, ఆస్పత్రులలో డ్యూటీ లో ఉండే డాక్టర్లకు భద్రత కల్పించాలని, డ్యూటీలో అలసిపోతే అక్కడే రెస్ట్ తీసుకోవడానికి ఏసీ కండిషన్తో గదులను ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు. డాక్టర్లకు సపోర్టింగ్ స్టాప్ ను పూర్తిస్థాయిలో ఏర్పాటు చేయాలని, హాస్పిటల్ లోని అన్ని వీధులలో స్ట్రీట్ లైట్లు ఏర్పాటు చేయాలని అలాగే మహిళలపై జరుగుతున్న అత్యాచారాలను, హత్యలను, లైంగిక





హింసను ఫాస్ట్ ట్రాక్ కోర్టులను ఏర్పాటు చేసి నిందితులను కఠినంగా శిక్షించాలని డిమాండ్ చేశారు. అన్ని ప్రభుత్వ వైద్యశాలలలో డాక్టర్ల భద్రత కొరకు జూనియర్ డాక్టర్లు, పి.జీ డాక్టర్లు, సీనియర్ డాక్టర్లు పోలీసులతో కలిపి ఒక పర్యవేక్షణ బృందాన్ని ఏర్పాటు చేసి ప్రతి నెల ఒకసారి డాక్టర్ల సేఫ్టీ పై సమావేశం జరపాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. బెంగాల్ ఆర్ జి కార్ కాలేజీలో జరిగిన ఘటనలో మమతా బెనర్జీ ప్రభుత్వం వైఖరిని తప్పు పట్టారు. మెడికల్ కళాశాల ప్రిన్సిపల్ రాజీనామా చేస్తే వెంటనే 24 గంటల్లో ఇంకో హాస్పిటల్లో ప్రిన్సిపల్ గా వేయడం, గుర్తుతెలియని వ్యక్తులు హాస్పిటల్ లోకి ప్రవేశించి హత్యాచారము ఘటన జరిగిన ప్రాంతాన్ని ధ్వంసం చేయడం, పోలీస్ వ్యవస్థలో పనిచేసిన ఒక దుర్మార్గుడు ఇలాంటి రేపిస్టుగా ఉండడాన్ని తీవ్రంగా తప్పు పట్టారు. అత్యాచారానికి గురైన పీజీ డాక్టర్ శరీరంపై ఉన్న గాయాలను, ఆమె తప్పించుకోవడానికి ప్రయత్నించిన పద్ధతులను, ఆమె డెడ్ బాడీలో దొరికిన 151 గ్రాముల వీర్యకణాలను గుర్తించినప్పటికీ ప్రభుత్వం మొండిగా వ్యవహరిస్తోంది దీన్ని వెంటనే మరో నిర్భయ ఘటనగా చూడాలని డిమాండ్ చేశారు. దేశ వ్యాప్తంగా జూనియర్ డాక్టర్లు చేస్తున్న ఆందోళనను కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు తక్షణమే స్పందించి వారి డిమాండ్లను పరిష్కరించి సమ్మె విరమింప చేసే లాగా కృషి చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ జిల్లా నాయకులు రాజా డివైఎఫ్ఐ పట్టణ నాయకులు అజ్జు, మా భాష పాల్గొన్నారు.

## మరణంలోను వీడని

# మూడుముళ్ల బంధం.!

## -ఒకేరోజు భార్యాభర్తలు మృతి. -వెంగళరెడ్డిపేటలో విషాదం.

**ఆంధ్ర ప్రగతి బండి ఆత్మకూరు ఆగస్టు 20:**
మూడుముళ్ల బంధంతో ఒకటైన దూదేకుల చిన్న తిరుపాలు, దూదేకుల అక్కమ్మ లు మరణంలో కూడా వీడని మూడుముళ్ల బంధం లాగా ఒకేరోజు మరణించిన సంఘటన చోటుచేసుకుంది. వివరాల్లోకి వెళితే బండి ఆత్మకూరు మండల పరిధిలోని వెంగళరెడ్డిపేట గ్రామానికి చెందిన దూదేకుల చిన్న తిరుపాలు 70 సంవత్సరాలు, దూదేకుల అక్కమ్మ 65 సంవత్సరాలు ఇరువురు ఒకే రోజు





చనిపోవడంతో గ్రామంలో విషాదఛాయలు అలుముకున్నాయి. మరణంలో కూడా నిన్ను వీడని బంధంలా భర్త మరణించిన కొన్ని గంటలకే భార్య కూడా మృతి చెందడంతో కుటుంబసభ్యులు, గ్రామస్తులు ఒక్కసారిగా ఆశ్చర్యానికి గురయ్యారు. వీరికి ఐదు మంది కుమారులు. వీరిది చాలా నిరుపేద కుటుంబం. తమ కుటుంబానికి పెద్దగా ఉన్న తల్లిదండ్రులు ఒక్కసారిగా చనిపోవడంతో కుటుంబ సభ్యుల శోకసంద్రం చూసి గ్రామస్తులు కంటతడి పెట్టుకున్నారు. వారి అంత్యక్రియల కోసం గ్రామస్తులు కొంత ఆర్థిక సాయం కూడా చేశారు. ప్రభుత్వం తరఫున కూడా తమకు ఆర్థిక సహాయం అందించి ఆదుకోవాలని కుటుంబ సభ్యులు కోరుతున్నారు. మూడుముళ్ల బంధంతో ఒకటి వారు ఎన్నో సంవత్సరాలుగా జీవనం చేసి ఒకటే రోజు మరణించడం అందరినీ కలిసి వేసింది. ఈ సందర్భంగా గ్రామస్తులు వారి కుటుంబానికి ప్రగాఢ సానుభూతి తెలిపారు.

## ప్రభుత్వ సర్వజన వైద్యశాల సమస్యల

# పరిష్కారం కోసం కృషి చేస్తాం.!

### -జిల్లా కలెక్టర్ రాజకుమారి గణియా.





ఆంధ్రప్రగతి నంద్యాల, ఆగస్ట్ 20:
ప్రభుత్వ సర్వజన వైద్యశాలలో బ్లడ్ బ్యాంక్ కు అవసరమైన రిఫ్రిజిరేటర్ సెంట్రిఫ్యూజ్ మరియు డిస్టిల్ వాటర్ ప్లాంట్ లను సమకూరుస్తామని జిల్లా కలెక్టర్ రాజకుమారి గణియా పేర్కొన్నారు. మంగళవారం ప్రభుత్వ సర్వజన వైద్యశాలలో జిల్లా కలెక్టర్ అధ్యక్షతన ఆరోగ్యశ్రీ కమిటీ సమావేశము జరిగింది. ఈ సమావేశంలో జిజిహెచ్ సూపరింటెండెంట్ వరప్రసాదరావు, వైద్యశాలలోని వివిధ విభాగాల అధిపతులు, కమిటీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ జి. రాజకుమారి మాట్లాడుతూ ప్రభుత్వ సర్వజన వైద్యశాలలో అవసరమైన పరికరాలు సమకూర్చుకొని రోగులకు మెరుగైన వైద్య సేవలు అందించాలని వైద్యాధికారులను ఆదేశించారు. ఆసుపత్రిని పరిశుభ్రంగా ఉంచడంతో పాటు రోగులకు కల్పించాలిసిన త్రాగునీరు, ప్రభుత్వము నిర్దేశించిన మెనూ ప్రకారం ఆహార పదార్థాలు, మందుల పంపిణీ తదితర సదుపాయాల గురించి కమిటీ సభ్యులైన వైద్యశాలలోని వివిధ శాఖల అధిపతులను అడిగి తెలుసుకున్నారు. వైద్యశాలలో బ్లడ్ బ్యాంక్ కు అవసరమైన రిఫ్రిజిరేటర్ సెంట్రిఫ్యూజ్ మరియు డిస్టిల్ వాటర్ ప్లాంట్ లను సమకూరుస్తామని.... ఇందుకు అవసరమైన ప్రతిపాదనలను వెంటనే సమర్పించాలని ఆస్పత్రి జిజిహెచ్ సూపర్డెంట్ ను ఆదేశించారు. ఆసుపత్రికి అవసరమైన పరికరాలను ఆరోగ్యశ్రీ నిధుల లభ్యతను బట్టి దశల వారీగా సమకూర్చుకోవాలని కలెక్టర్ తెలిపారు. ఆసుపత్రిలోని వివిధ సమస్యలను గూర్చి చర్చించి పరిష్కారానికి కృషి చేస్తామని తెలిపారు. అనంతరం ధర్నా చేస్తున్న పిజీ విద్యార్థులను కలిసి వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు.

## ఎస్సైను మర్యాదపూర్వకంగా కలిసిన జనసేన నాయకులు.




ఆంధ్ర ప్రగతి మహానంది ఆగస్టు 20:
మహానంది మండలంలో నూతనంగా బాధ్యతలు చేపట్టిన ఎస్ఐ ఎన్. రామ్మోహన్ రెడ్డిని జనసేన పార్టీ మండల అధ్యక్షుడు మారెడ్డి రామయ్య ఆధ్వర్యంలో మర్యాదపూర్వకంగా జనసేన నాయకులు కలిశారు. మంగళవారం ఎస్ఐ ని జనసేన నాయకులు మారెడ్డి రామయ్య,నల్లబోతుల మల్లికార్జున శాలువా కప్పి, పుష్పగుచ్ఛం అందజేసి శుభాకాంక్షలు తెలిపారు. సందర్భంగా ఎస్ఐ మాట్లాడుతూ.. మండలంలోని ప్రజలు శాంతి భద్రతలకు సహకరించాలని, ప్రజాప్రతినిధులు సహకరిస్తే అందుబాటులో ఉండి సేవలు అందిస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో జనసేన నాయకులు,మిద్దె శివ,అన్నయ్య , శివుడు, మురళి ,ప్రసాద్, సూరి, శివనాగిరెడ్డి, శ్రీను ,తదితరులు పాల్గొన్నారు.

## సుగాలిమెట్ట మోడల్ స్కూల్ లో

# అక్రమ వసూళ్లపై

## విచారణకు ఆదేశించిన ఆర్జేడీ

**ఆంధ్ర ప్రగతి**
**నంద్యాల ఆగస్టు 20:**
నంద్యాల జిల్లా, పాణ్యం మండలం, సుగాలిమెట్ట మోడల్ స్కూల్ లో విద్యార్థుల తల్లిదండ్రులు తమ పిల్లలను మోడల్ స్కూల్ లో చేర్పించుటకు వెళితే, వారి నుండి అడ్మిషన్ ఫీజు మరియు హాస్టల్ ఫీజు పేరిట 200/ నుండి 400/ వరకు అక్రమ వసూళ్ళుకు పాల్పడిన




అంశంలో బహుజన టీచర్స్ ఫెడరేషన్ ఆర్జేడీ, డిఈఓ లకు 25.07.2024న పిర్యాదు చేయడం జరిగిందనీ బహుజన టీచర్స్ ఫెడరేషన్ వ్యవస్థాపక జిల్లా అధ్యక్షులు కె. సతీష్ కుమార్ తెలిపారు. జిల్లా అధ్యక్షులు కె. సతీష్ కుమార్ మాట్లాడుతూ వాస్తవంగా ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థుల నుండి ఫీజుల పేరిట అక్రమ వసూళ్ళు చేయడం, వసూలు చేసిన అంశానికి రసీదులు ఇవ్వకపోవడం ఆంటీ కరెప్షన్ ఆక్ట్ 1987 సెక్షన్ 7 ప్రకారం చట్టరీత్యా నేరం అవుతుందనీ తెలిపారు. ఈ అంశంలో బి.టి.ఎఫ్ ఫిర్యాదుపై స్పందించిన ఇన్చార్జి ఆర్జేడీ, కడప కె.శామ్యూల్ గారు నంద్యాల ఇన్చార్జి డిఈఓ ను విచారణ చేసి నివేదిక పంపాలని ఆదేశాలు జారీ చేసినట్లు తెలిపారు. పాణ్యం మండలం, సుగాలిమెట్ట మోడల్ స్కూల్ విద్యార్థుల తల్లిదండ్రుల లిఖితపూర్వక పిర్యాదుల మేరకు పాఠశాలల రికార్డులు తారుమారు చేసేందుకు సిబ్బంది ప్రయత్నాలు చేస్తున్నట్లు తెలుస్తోంది. కావున తక్షణమే బహిరంగంగా విచారించాలని, బాద్యులపై చర్యలు తీసుకోవాలని బహుజన టీచర్స్ ఫెడరేషన్ డిమాండ్ చేసింది.